విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 3 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను

# దిగ్విజయం చేస్తాం



**మన వార్త** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాల సందర్భంలో జరుపుకుంటున్న రజతోత్సవ మహా సభ నిర్వహణ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు వరంగల్ జిల్లా పార్టీ.అధినేత కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు . ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి, వరంగల్ జిల్లా ముఖ్య నాయకులంతా కలిసివచ్చి మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ తో సమావేశమయ్యారు. సభా నిర్వహణకు సంబంధించి అధినేత నుంచి పలు సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మండలి ఎల్వోపి ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మా రెడ్డి, రెడ్యా నాయక్, శంకర్ నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి, నన్నపునేని నరేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, గండ్ర జ్యోతి, నాగ జ్యోతి ఇతర వరంగల్ ముఖ్యనేతలతో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌లో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి

# చంపిన ఘటనలో సంచలన విషయాలు





**మన వార్త** అమీన్‌పూర్ లో ముగ్గురు పిల్లలకు అనుమానాస్పద మృతి కేసులో సంచలన విషయాలు. వివాహేతర సంబంధం కారణంగా భర్త, పిల్లలని చంపేయాలని ప్లాన్ చేసిన రజిత. ఇటీవల 10వ క్లాస్ విద్యార్థుల గెట్ టు గెదర్ పార్టీలో స్నేహితుడితో రజితకి ఏర్పడ్డ పరిచయం . పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీయడంతో ప్రియుడితో కలిసి ఉండాలని నిర్ణయం. గత నెల 27న రాత్రి భోజనం చేసేటప్పుడు పెరుగులో విషపదార్థం కలిపిన తల్లి. భర్త చెన్నయ్య పెరుగు తినకుండా డ్యూటీకి వెళ్లిపోవడంతో పిల్లలకు పెరుగన్నం పెట్టిన నిందితురాలు. ఉదయం చెన్నయ్య ఇంటికి వచ్చేసరికి విగతజీవులుగా పడి ఉన్న ముగ్గురు పిల్లలు సాయికృష్ణ, మధు ప్రియ, గౌతమ్ కడుపు నొప్పిగా ఉందని భార్య రజిత చెప్పడంతో ఆస్పత్రిలో చేర్పించిన భర్త చెన్నయ్య. మొదట భర్త చెన్నయ్యపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు.

## ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువు పెంచిన ప్రభుత్వం



**మన వార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లే ఔట్ల క్రమబద్ధీకరణ పథకం ఫీజు చెల్లింపు గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ప్రకటించింది. మునుపటి గడువు మార్చి 31వ తేదీతో పూర్తవుతుండడంతో, ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని పురపాలక శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. దీనితో పాటు, ఏప్రిల్ 30 లోగా ఫీజు చెల్లింపు వారికి 25 శాతం రాయితీ కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. లే ఔట్ల క్రమబద్ధీకరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా వెయ్యి కోట్ల రూపాయల పైచిలుకు ఆదాయం సమకూరింది. ఈ పథకం ద్వారా అనధికార లే ఔట్లను క్రమబద్ధీకరించి నగర ప్రణాళికను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్‌కు 15.27 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 15,894 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన దరఖాస్తులలో 6.87 లక్షలు ప్రాసెస్ అయినవి కాగా, 8.65 లక్షల దరఖాస్తులకు ఇంకా ఫీజు చెల్లింపు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలుగా ఉన్నాయి. వీటిలో 58,032 దరఖాస్తులకు సంబంధించి అధికారుల ద్వారా ప్రోసీడింగ్స్ ఇచ్చినట్లు పురపాలక శాఖ వెల్లడించింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో మరింత మంది లబ్ధి పొందే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



**మన వార్త** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అత్తింటి వేధింపులతో వివాహిత ఆత్మహత్య

# కేపీహెచ్ బీలో ఘటన




**మన వార్త** అత్తింటి వేధింపులతో వివాహిత సూసైడ్ చేసుకున్న ఘటన హైదరాబాద్ కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వరంగల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన అన్నం రవీందర్ రెడ్డి, లక్ష్మి దంపతుల కూతురు సౌజన్య(29)కు 2020లో రజనీకాంత్ రెడ్డితో పెండ్లి అయింది. దంపతులు కేపీహెచ్‌బీ కాలనీలో ఉంటున్నారు. పెండ్లయినప్పటి నుంచే సౌజన్యను భర్తతోపాటు అత్త మంజుల, మరిది శ్రీకాంత్ రెడ్డి శారీరకంగా, మానసికంగా వేధిస్తుండగా.. ఆమె పలుమార్లు పుట్టింట్లో చెప్పుకొని, బాధ పడింది. వేధింపులు పెరగడంతో మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకుంది. తన ఆత్మహత్యకు భర్త, అత్త, మరిది కారణమని సూసైడ్ నోట్ రాసింది. దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్, కమీషనర్ ఆఫ్ పోలీస్ లకు ఘన సన్మానం..



జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి): హుజూరాబాద్ క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా కమీషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి లను హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల మరియు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి



**–బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి..**

**వేములవాడ , ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళు లు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు యూనివర్సిటీ కబ్జా చేస్తే ఖబర్ధార్ ఏబీవీపీ



**మేడ్చల్ జిల్లా ఏప్రిల్ 2 మన వార్త ప్రతినిధి అంతోని** : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా చింతల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఐడిపిఎల్ సిగ్నల్స్ వద్ద నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యుడు మృత్యుంజయ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ ఫూల్ అనేది చాలా అద్భుతంగా జరుగుతున్నది. ఈ గుంట నక్క ప్రభుత్వం హెచ్ సి యు పరిధిలోని 400 ఎకరాలను కబ్జా చెయ్యాలనే ప్రయత్నం మానుకోవాలి. జీవ వైవిధ్యానికి ప్రతీకైనా ఈ అడవి ప్రాంతాన్ని కబ్జా చేస్తూ కార్పొరేట్ స్థలాలకు కేటాయించడం సముషితమైన నిర్ణయం కాదు. "లంగ్స్ ఆఫ్ హైదరాబాద్"గా పేరుగాంచిన ఈ అడవి ప్రాంతాన్ని నాశనం చేస్తూ భావితరాలకు భవిష్యత్తు లేకుండా ఎన్నో జీవరాశు లకు గూడు లేకుండా ఉన్న ఈ నిర్ణయం తక్షణమే ఉపసరించుకోవాలి. లేనియెడల ఏబీవీపీ యొక్క రాబోవు ప్రణాళికను ఎదురుకోవాల్సిందే మొన్న జయశంకర్ యూనివర్సిటీ , ఈరోజు హెచ్ సి యు యూనివర్సిటీ ఇలా యూనివర్సిటీలను కబ్జా చేస్తే ఖబర్దార్ అని యూనివర్సిటీలు ఏకమై ప్రతిఘటించాల్సి వస్తుంది, ఈ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కాల్సి వస్తుంది. ఆ రోజున కేటీఆర్ ప్రభుత్వం హెచ్ సి యు చుట్టూ రింగ్ రోడ్ ను ఇస్తానంటే వ్యతిరేకించిన నువ్వు, ఈ రోజున మీ ఇందిరమ్మ రాజ్యంలో మీ ఇందిరమ్మ స్థాపించిన హెచ్ సి యు ని నాశనం చేయడం సరికాదు ఈరోజు ప్రభుత్వం తీరు ఎలా ఉంది అంటే కూడా ఎక్కే వరకు ఓడ మల్లన్న ఎక్కిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉంది. తెలంగాణ భవిష్యత్తునీ నాశనం చేస్తున్నాయి. ఇదే తొలిసారి ఇచ్చినట్లయితే, కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పడుతుంది. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్. భాగ్యనగర్ సంయుక్త కార్యదర్శి వివేక్. కొంపల్లి నగర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్. మహేష్.మనోజ్.దేవేందర్.నరసింహా తదితరులుపాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన బండరు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ ఏప్రిల్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో బుదవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రారంభించిన టిపిసిసి అధికార ప్రతినిధి బండరు శ్రీకాంత్ రావు, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ, అన్నపూర్ణ, ఆర్ఐ సంతోష్, రేషన్ డీలర్ అధ్యక్షుడు, అజిద్, జాలిగామ డీలర్, మురళి, కలసి సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని సన్న బియ్యం తో మరోసారి నిరూపితమైందని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నలు పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని సహోసోపేతమైన కార్యక్రమం రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు అనంతరం జాలిగామ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచపురం మల్లయ్య యాదమ్మ దంపతులకు కుమార్తె వివాహానికి పుస్తే మట్టెలు అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి గోపాల్ రావు, తిగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు , బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్, జానీ,మామిడి కృష్ణ, బాబా, ఇందమ్మ కమిటీ మెంబర్లు, యాదగిరి, శ్రీనివాస్, ఆనంద్, మహేష్, తిరుపతి ,మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు పంజాల నరసింహులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయులు గౌడ్



**గజ్వేల్ ఏప్రిల్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఎంపిటిసి తాళ్ల ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల నిరుపేదలకు కూడా సన్న బియ్యం అందించాలని దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమమే సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మనల్ని పొందుతున్న ఏకైక ప్రభుత్వ%శీ% కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసోపేతమైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మురళి గ్రామస్తులు , మరియు,వార్డు సభ్యులు ఆకుల మల్లేశం, మంకిడి కరుణాకర్, పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అధికారుల బృందం




**వేములవాడ , ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కు చెందిన అధికార బృందం తెలంగాణ రాష్ట్రం లోని గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్ ను పరిశీలించుట కొరకు జిల్లా కు విచ్చేసి, రాజన్న ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, కోడె మొక్కు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్ కుమార్ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు.వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య , ఇన్స్పెక్టర్ నరేందర్ మరియు ఇతర అధికారులు ఉన్నారు.

## రాజ్యాంగ పుస్తక శోభయాత్ర నిర్వహించిన కాంగ్రెస్



**జహీరాబాద్, ఏప్రిల్ 2 (మన వార్తా):** జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టి నాయకులు భారత రాజ్యాంగం పుస్తక శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక రాష్ట్ర రోడ్లు భవనాలు అతిథి గృహం నుండి బయలు దేరిన శోభయాత్ర జాతీయ రహదారి 65 మీదుగా వెళుతూ రాజ్యంగాన్ని రక్షిద్దామంటూ, జై బాపు, జై సంవిధాన్, జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో డాక్టర్ అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. ఓటు హక్కు కల్పించి, సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ దేవుడే అన్నారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీకి పరిపాలించే నైతిక అర్హత లేదని, రాష్ట్రానికి బిజెపి ఎంపీల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. అనంతరం శోభయాత్రను ఘర్ దాబా వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, టిపీసీసీ సభ్యులు ధనలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, నాయకులు రామలింగారెడ్డి, హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్ అహ్మద్, కండెం నర్సింహులు, సామేల్, ఉగ్గెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ




**జహీరాబాద్, ఏప్రిల్ 2 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గం ప్రాంతం రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. బుధవారం మొగడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామం, న్యాల్కల్ మండలం డప్పూర్, కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, ఆర్డీవో పి రామ్ రెడ్డి, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నార్సింగి ,ఏప్రిల్ 2(మన వార్త)**
పేదలు కూడా సన్నబియ్యంతో అన్నం తినాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని సన్న బియ్యం పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు, మెదక్ జిల్లా నార్సింగి మండలంలో పర్యటించిన ఆయన మండల కేంద్రమైన రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆడపిల్ల లగ్గం చేస్తే ఆ కుటుంబం అప్పుల పాలు కావద్దని ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులకు ఒక్కలక్ష 116 రూపాయల చెక్కును అందించడం జరుగుతుందని. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెలికం బోర్డు సభ్యులు అంచనురి రాజేష్, నర్సింలు, కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**రామాయంపేట,ఏప్రిల్ 2 (మనవార్త)**
రామాయంపేట మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని, రామాయంపేట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని, రామాయంపేట పట్టణం తో పాటు మండలానికి 30 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, రామాయంపేట మున్సిపల్ పరిధిలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ పర్యటించారు పట్టణంలోని సుమారు 14 కోట్ల యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టే బీటీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు, అనంతరం టీపీసీసీ రాష్ట్ర నాయకుడు సుప్రభాత రావు, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పది సంవత్సరాల లో జరగని అభివృద్ధిని మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంనర కాలంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వారన్నారు, రామాయంపేట పట్టణంలో 200 కోట్లు నిధులు కేటాయించి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు, రామాయంపేట పట్టణ మరియు మండల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని, మెదక్ నియోజకవర్గంలో ఏడుపాయల దుర్గామాత దేవాలయం తో పాటు చర్చ్ నీ అభివృద్ధి పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, ఆర్%డ%బి ఈ ఈ సర్దార్ సింగ్, ఏఈ విజయ సారథి, తహసిల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో షాజీలుద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు,దేమే యాదగిరి, శివప్రసాద్, ఎనిశెట్టి సంతోష్,ఎనిశెట్టి అశోక్, నాగరాజు, సుందర్ సింగ్, అల్లాడి వెంకటేష్, బాలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం




**శంకరపట్నం:ఎప్రిల్ 02(మనవార్తప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం బస్టాండ్ లో బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.బస్టాండ్ లోకి వచ్చే ప్రయాణికులకు దాహం తీర్చేందుకు కేశవపట్నం గ్రామపంచాయతీ అధికారులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని ఎంపీడీవో పేర్కొన్నారు.వేసవిలో ప్రతి ఒక్కరు ఎండ వేడి నుండి తట్టుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శులు నర్సయ్య,వీర ప్రతాప్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గజ్జెల్లి హనుమంతు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, నాయకులు హిస్సామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు బహుకరించిన ఎన్నారై చంద్రశేఖర్...



**చిన్న శంకరంపేట,ఏప్రిల్ 2 (మన వార్త)**

చిన్న శంకరంపేట మండలంలోని కురుమ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు నేలపై కూర్చొని చదువుతున్నారని సమాచారం తెలుసుకొని ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ విద్యార్థులకు కుర్చీలను బహుకరించారు, సంపాదించిన దానిలో కొంతైనా సేవకోసం ఖర్చుపెట్టి సేవా కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధి కోసం, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు, పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో నిద్రబోయిన స్వామి, ఉడుత శ్రీమాన్, కుమ్మరి లింగం, రాములు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం యూత్ కార్యవర్గం ఎన్నిక..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 2 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని జవార్ పేట గ్రామంలో ముదిరాజ్ సంఘం యూత్ కార్యవర్గం ఏకగ్రీవంగా బుధవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులుగా గంగాధర వరుణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా జెట్టి ఆదర్శ్ కుమార్ కోశాధికారిగా జెట్టి క్రాంతి కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వరుణ్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ కుల సోదరులకు అందుబాటులో ఉంటూ అభ్యున్నతికి పురోగతికి సంక్షేమానికి సామాజిక సంస్కృతిక రంగాల్లో పురాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మాపై నమ్మకం ఉంచి గ్రామ ముదిరాజ్ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముదిరాజ్ పెద్దలకు యూత్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస



**వేములవాడ , ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణవే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు, పోన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన



**-స్వర్ణగిరిలో శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**

**-స్వర్ణగిరీశున్ని చూసి ఆనంద పరవశులై భక్తులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్



**కమలాపూర్ ఏప్రిల్ 02(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలోని మూడు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మరియు మార్కెట్ డైరెక్టర్ గట్టు శ్రీధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాన్సీ రాణి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు సన్నబియ్యం ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు మొగిలయ్య మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఓలాద్రి కంకటి కృష్ణా నాగరాజు రమేష్ కొమురయ్య రేషన్ డీలర్లు మధుకర్ ఓంప్రకాష్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం.సబ్ రిజిస్ట్రేషన్. ఆఫీసులో రిజిస్ట్రేషన్ కో రేటు




**-అవినీతి మయంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్...**

**-సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం . చుంచుపల్లి మండల పరిధిలో. భద్రాద్రి జిల్లా( కొత్తగూడెం) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో. అవినీతి దందా కొనసాగుతుంది. రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలు తుంది. డాక్యుమెంట్ రైటర్ లనే ఏజెంట్లుగా పెట్టుకొని ఒక్కొక్క రిజిస్ట్రేషన్ ఒక్కొక్క రేటు, నిర్ణయించి దందా చేస్తున్న సబ్ రిజిస్టర్ ఈ దందా చేయడం ఏమిటి అని నిలదీసిన విలేకరులకు మీ ఇష్టం వచ్చినట్టు రాసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న సబ్ రిజిస్టర్. ఏదో ఒక సాకు చూపుతూ. ఇబ్బందికు గురి చేస్తున్నారు. జిల్లా అయితేనే. పదివేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారు. అదే పెద్ద రిజిస్ట్రేషన్ అయితే. లక్ష పైనే దండుకుంటున్నారని సమాచారం రిజిస్ట్రేషన్ ఫీజు తో పాటు. సిబ్బంది వాటా ముట్ట చెబితేనే. రిజిస్ట్రేషన్ పని పూర్తవుతుంది, సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు పని తీ రూ ఎప్పటికి పలుమార్లు పట్టణవాసులు ఉన్నత అధికారులకు సైతం ఫిర్యాదులు తెలియజేశారట, ఆయన చర్య లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది,సిబ్బంది డాక్యుమెంటు రైటర్ ను ఏజెంట్గా పెట్టుకుని దందా కొనసాగిస్తారని ఆరోపణలు ఉన్నాయి,మొత్తంగా పైసలు ఇస్తేనే కానీ పని కావటం లేదట పని త్వరగా పూర్తి కావాలంటే అధికారులు చేతులు కలపాలిసింది. అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్ గా అయిపోవాలంటే మధ్యవర్తులు సంప్రదించాల్సిందే,ప్రతి పనికి రేటు ఫిక్స్ చేసి మరి కార్యాలయ అధికారులు మధ్యవర్తులు నియమించుకొని అడ్డగోలుగా దండుకుంటున్న ఆరోపణ విలువిస్తున్నాయి మొత్తంగా జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మూడు లంచాలు ఆరు అక్రమముగా కార్యములో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనహార్ధం, జిల్లా కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెళ్తున్నాయి, వీటికి ఎటువంటి అనుమతులు లేవు ఇది సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అధికారులను కాసులు కురిపిస్తుంది,ప్లాట్కు పదివేలు ఇస్తే చాలు అభ్యంతరాలు లేకుండా నిబంధనలు తుంగలో తొక్కి. ఏం చెక్క రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సమాచారం,కార్యాలయం చేయి తడిపితేనే ,ఏ పని జరగటం లేదు భూములు స్థలాలు ఇల్లా రిజిస్ట్రేషన్లు వంతున రేటు. నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు సమాచారం, ఇదంతా దళారుల ద్వారానే ఈ వ్యవహారం నడుస్తుందంటూ డాక్యుమెంట్లు విలువ. బట్టి వసూలు చేస్తున్నారు. ఈ సబ్ రిజిస్టర్ పైన. చర్యలు తీసుకోవాలని. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చంద్రుగొండ మండల కోఆర్డినేటర్ గా వీరాపురం రామ్ లక్ష్మణ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2( మన వార్త ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా పీసీసీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ పోదెం వీరయ్య గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలకు ఇన్చార్జిలను నియమించగా అశ్వరావుపేట నియోజకవర్గం చుంద్రుగొండ మండల ఇంచార్జిగా, కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మరియు ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామ్ లక్ష్మణ్ గారిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏలూరి రాజేష్ కూమార్ సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లికొత్తగూడెం నియోజకవర్గం.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి...



**-సభా ప్రాంగణం మరియు పార్కింగ్ కోసం 1200-1500 రైతు ల వద్ద భూమిని సేకరించడం జరిగింది..**

**-ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ చింతలపల్లి గ్రామం వద్ద శాస్త్రోత్తంగా భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు..**

**-హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఈనెల 27న సభకు లక్షలాదిగా పార్టీ శ్రేణులు సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి )**

ఈనెల 27న జరగబోయే సిల్వర్ జూబ్లీ,బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజతోత్సవ సభకు 10 లక్షలకు పైగా జనం వస్తున్న సందర్భంగా సభ ప్రాంగణనికి ఈరోజు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నందున సభ ప్రాంగణా పనులను ఈరోజు నా ప్రారంభించడం జరుగుతుంది రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు అనంతరం మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ సభ కోసం 1200-1500 ఎకరాల భూములు ఇచ్చిన చింతలపల్లి, ఎల్కతుర్తి రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు పార్టీ మీటింగ్ కు వస్తున్న కార్యకర్తలకు వాటర్ బాటిళ్లు అందుబాటులో ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఎవరికీ ఇబ్బందులు జరగకుండా చూసుకునేందుకు కార్యకర్తలు స్థానిక నాయకులు కష్టపడి పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శాసనసభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కల్లపల్లి రవీందర్రావు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు దేవేందర్రావు సాంబమూర్తి గౌడ్ రాజేశ్వరరావు అల్ల కొండ రాజు వెంకటేష్ యాదవ్ డుకిరే రాజేశ్వరరావు ప్రేమ్ సాగర్ రావు వేముల సమ్మయ్య దుగ్యాని సమ్మయ్య ప్రసాద్ సాతూరి చంద్రమౌళి సతీష్ శివాజీ బాబు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ వలి పాషా యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ సాంబరాజు పుట్కూరి కార్తీక్, మురళి, నవీన్ రంజిత్ కుమార్, అనిల్ అంచనగిరి స్వామి ఆర్కె మహిళా నాయకులు భాగ్య తదితరులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతారంలో సన్న బియ్యం పంపిణీ...

**ఇల్లంతకుంట ఏప్రిల్ 2 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి సూచనల మేరకు అనంతారం గ్రామంలో బుధవారం రోజున కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదు కానీ ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ పుష్పలత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,మాజీ సర్పంచ్ చొప్పారి అశోక్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగు లింగం,డీలర్ గోనేపల్లి మధు వెంకటేశం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముజాఫర్,ఒల్లాల వెంకటేశం,చిట్టి వెంకటరామ్ రెడ్డి,తీగల లక్ష్మీనారాయణ,ఓల్లాల రాములు,గోనెపల్లి భాస్కర్ ఓల్లాల శ్రీకాంత్,మచ్చ దాస్,చొప్పరి ఎల్లయ్య,సింగరి తిరుపతి,గరిగే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు గుట్టపై మత్స్య జయంతి...



**శంకరపట్నం:ఏప్రిల్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి దేవాలయంలో బుధవారం మత్స్య జయంతి ఉత్సవాలు జరిగాయి.సృష్టికి మూలమైన చతుర్వేదాలను సోమకసూరుడు అనే రాక్షసుడు తస్కరించి సప్త సముద్రాల అవతల దాక్కున్నాడు.విష్ణుమూర్తి మత్స్య అవతారం ధరించి సప్త సముద్రాల అవతల దాక్కున్న సోమకాసురుని వధించి చతుర్వేదాలను పరిరక్షించాడు.మత్స్య అవతారం ధరించిన విష్ణుమూర్తిని మత్స్య జయంతిగా పిలుస్తుంటారు.మత్స్య జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు శేషం మురళీధరచార్యులు,శేషం మాధవాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.


# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 2 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట గ్రామానికి చెందిన రాధమ్మ అనే బీద మహిళ కు బుధవారం రోజున 20కేజీల బియ్యం నెలకు సరిపడే సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయన్స్ ట్రెజరర్ బండారి నరసయ్య,సభ్యుడు నార్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఢిల్లీలో మహాధర్నా




**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని నిరసిస్తూ బుధవారం రోజు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘాలకు మద్దతుగా చలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండ సురేఖ గార్లతో కలసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని రాష్ట్ర బీసీ నాయకులు నిర్వహించిన చలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి..



**-యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బడుగు బలహీనవర్గాల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తెలిపారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా , గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత , వివక్షకు వ్యతిరేకంగా పోరాటం మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు బలహీన వర్గాల కులాలను ఏకం చేసి భూస్వాముల నుండి శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య , ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , సినీ నటుడు నిర్మాత జై హింద్ గౌడ్ , కుల సంఘ నాయకులు , వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి...



**శంకరపట్నం:ఏప్రిల్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.సర్వాయి పాపన్న విగ్రహ కూడలి వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,బహుజనులందరికీ సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలి



**-డయల్100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ సమస్యలు పరిష్కరించాలి..**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్..**

**వేములవాడ, ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**

జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రోజున మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ,మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా నమోద్కైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు,నేరాల నియంత్రణకు కోసం పకడ్బందీగా వ్యవహారించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు.పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని,నేరాల చెదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములు వేలం ఆపాలని



**-సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2 (మన వార్త ప్రతినిధి )**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అక్రమంగా అమ్మకానికి ప్రభుత్వం చూస్తుంది దీన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు సిపిఎం పార్టీ నాయకులు చేసిన పోరాటాన్ని అణిచివేసి అక్రమ రస్తులను ఖండిస్తూ ఖబర్దార్ రాష్ట్ర ప్రభుత్వము గత పాలకులు పట్టిన గతే మీ ప్రభుత్వంలో కూడా పడుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ చప్పిడి వెంకటేశ్వర్లు వీర్ల మల్లేష్ కొమరారెడ్డి వీర్ల ముత్తయ్య రాసాల హనుమంతురావు బొల్లి నరసయ్య వీర్ల వసంత వీర్ల పట్టాభి వీర్ల శ్రీను గుబ్బల రత్నం చప్పిడి సీతారాములు.

# ఉపాధ్యాయుడు వెనిశెట్టి రవికుమార్ కు ప్రశంసల వెల్లువ



**హనన్ వర్తి ఏప్రిల్02(మనవార్త ప్రతినిధి):**కీ.శే.వెనిశెట్టి జగదీశ్వరయ్య,కీ.శే.వెనిశెట్టి విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలివేల్పుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెనిశెట్టి రవికుమార్ సేవలను గుర్తించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,అనేక సేవా సంస్థలు అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో,జిల్లా స్థాయిలో అవార్డులను అందజేశాయి.అందులో ముఖ్యంగా భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీచే పరీక్షా పే కార్యక్రమంలో ప్రశంసలను, భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ నుండి 2009 న్యూ ఢిల్లీ విజ్ఞాన్ భవన్లో రోల్ మోడల్ పురస్కారాన్ని వెనిశెట్టి రవికుమార్ అందుకున్నారు.అంతేగాక ఎన్ డి టీవీ టీచింగ్ ఎక్సలెన్సీ,బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఐడిటీఎం సంస్థ అబ్దుల్ కలాం, బెంగుళూరు తెలుగు తేజం వారి స్ఫూర్తి అవార్డు,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం వారి విద్యా సేవా పురస్కారం,ఐటీపీఏ సంస్థ పురస్కారంలతో పాటు,రాష్ట్ర స్థాయిలో ఎఫ్.టి.సీసీఐ. డిజబుల్డ్ ఎక్సలెన్స్ అవార్డు, విజయవాడ వాసవి క్లబ్ నంది అవార్డు,కన్నతల్లి ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నంది సేవా పురస్కారం, హనుమకొండ లయన్స్ క్లబ్,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం,పొట్టి శ్రీరాములు కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో పురస్కారాలు అందుకున్నారు.రవికుమార్ కు అంగవైకల్యం ఉన్నా, మొక్కవోని ధైర్యం తో సమాజంలో ఎంతో మంచి పని చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,సీతక్క,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లచే వెనిశెట్టి రవికుమార్ ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం గడువు ఏప్రిల్ 14 వరకు పొడగింపు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమీషనర్లు , ఎంపీడీవో లతో సమావేశం ఏర్పాటు చేసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయుటకు తగు సూచనలు జారీ చేశారు. నిరుద్యోగ ఎస్సి , ఎస్టి , బిసి , మైనారిటీ , ఓ బి సి , ఈ బీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు , మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగానుహౌ ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు , మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు14000 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని , హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు.హౌమాన్యువల్ దరఖాస్తులను స్వీకరించుటకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు , మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫారములను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఇప్పటివరకుహౌఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి ఉంచాలన్నారు .హౌ రాజీవ్ యువవికాసం కిందహౌ స్వయంహౌ ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగాహౌఅన్ని గ్రామాలు , మండల , మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు, అలాగే టామ్ టామ్ వేయించాలని అన్నారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని తెలిపారు. మంజూరి అనంతరం లబ్ది దారులకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారుఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహ రావు , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, హౌసింగ్ , పి.డి విజయ సింగ్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముఖ్య మంత్రి మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌక ధరల దుకాణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ల చిత్ర పటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న దశ నుండి ఇతర దేశాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసుకునే విధంగా ఇచ్చిన మాట ప్రకారం, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ తో పాటుగా గిట్టుబాటు ధరను అందించడం జరిగిందనీ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా ప్రతి రేషన్ కార్డు లబ్ధి దారులను సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా ప్రతి కుటుంబం సన్నబియ్యం తిని సంక్షేమంగా ఉండే విధంగా ఒక విప్లవాత్మక మార్పును తీసుకురావడం జరిగిందనీ, రానున్న రోజుల్లో గత 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,తాజా మాజి కౌన్సిలర్ పొనగంటి రాము, మాజీ కౌన్సిలర్ బిట్ల కళావతి, సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, పొనగంటి కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్,నరిగే సుమన్, ఉడుగుల మల్లయ్య, దేవేంద్ర చారి కట్ట పొనగంటి రాజు, కంశెట్టి మల్లయ్య, తోట సప్న,ఏ బూ సి అజయ్, పొనగంటి జెమిని సురేష్, పొనగంటి విష్ణువర్ధన్,గణేష్,భను,దేవేంద్ర చారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లు చెల్లించకపోతే లైసెన్స్ రద్దు...



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కొత్త ఆర్థిక సంవత్సరం అమలులోకి వచ్చిన నేపథ్యంలో పెండింగ్ ఈ- చలాన్లు ఉన్న వాహన దారులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. తమపై ఉన్న పెండింగ్ జరిమానాలను మూడు నెలల్లో చెల్లించని వారి డ్రైవింగ్ లెసెన్సులు రద్దు అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి అదనంగా ఒక ఆర్థిక సంవత్సరంలో మూడు సార్లు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్సు కనిష్ఠంగా మూడు నెలలపాటు సస్పెన్షన్‌కు గురవుతుంది. ప్రస్తుతం 40 శాతం మాత్రమే ఉన్న ఈ-చలాన్ రికవరీ రేటును పెంచాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కఠిన చర్యలను తీసుకు వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. చెల్లించని ఈ-చలాన్లను వాహన ఇన్సూరెన్సు ప్రీమియంలకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉదాహరణకు గత ఆర్థిక సంవత్సరంలో కనిష్ఠంగా రెండు పెండింగ్ జరిమానాలు ఉన్న డ్రైవర్..వాహన ఇన్సూరెన్సును ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘనలను మరింత సమర్థంగా పసిగట్టేందుకు మోటారు వాహనాల చట్టంలోని 136ఏ సెక్షన్ కింద ఆధునిక టెక్నాలజీని అధికారులు ఉపయోగించు కోనున్నారు. ఇందులో సీసీటీవీ కెమెరాలు , స్పీడ్ గన్లు , బాడీ-వార్మ్ కెమెరాలు , ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తించే వ్యవస్థలు వంటివి ఉన్నాయి. తాజా నిబంధనల ప్రకారం మూడు నెలలలోపు తమ ట్రాఫిక్ ఇ-చలాన్ జరిమానా చెల్లించని వారు త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ రద్దుచేసే అవకాశం ఉంది. అంతేకాకుండా ఒక ఆర్థిక సంవత్సరంలో మూడు చలాన్లు సిగ్నల్ జంపింగ్ లేదా ర్యాష్ డ్రైవింగ్ పడినా కనీసం మూడు నెలల పాటు లైసెన్స్ సస్పెండ్ అవుతుంది. సెంట్రల్ మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం ఎలక్ట్రానిక్ పర్యవేక్షణను అమలు చేయాలని దేశంలోని 23 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇటీల సుప్రీం కోర్టు ఆదేశాలు జారీచేసింది. ట్రాఫిక్ నిర్వహణ కోసం అధునాతన టెక్నాలజీలను ఉపయోగించాలని,ఈ చట్టంలోని సెక్షన్ 136%ూ% చెబుతుంది. స్పీడ్ ట్రాకింగ్ , సీసీటీవీ కెమెరాలు , స్పీడ్ గన్స్ , బాడీ వార్న్ కెమెరాలు , ఆటోమేటిక్ నెంబరు ప్లేట్ గుర్తింపు వ్యవస్థ వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారిని గుర్తించడం సులభం అవుతుంది.

## బండి రజనికుమార్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**హసన్ పర్తి ఏప్రిల్ 02(మనవార్త ప్రతినిధి):** హసన్ పర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ గారు అనారోగ్యంతో ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారితో కలిసి పరామర్శించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ బృందం రజిని కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై. సతీష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ వీరేందర్, నయీం, రవి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, కె యు అధ్యక్షులు ప్రశాంత్, ఇంచార్జి జెట్టి రాజేందర్, వీరు తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్



**-ఆధునిక టెక్నాలజీ తో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన..**
**-జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన...**
**-శుక్రవారం నాడు రాంపూర్ డంపింగ్ యార్డు ను పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు..**

**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 02(మనవార్త ప్రతినిధి):** వరంగల్ హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్సుర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

## లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి..




**-హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

**వేములవాడ, ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన నిర్మించాలని హౌసింగ్ ఎండి గౌతమ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆయా మండలాలు, మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో హౌసింగ్ ఎండీ గౌతమ్ బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో జిల్లా సమీకృత కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ గౌతం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసిందని తెలిపారు. అర్హులైన వారందరూ పథకాన్ని నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకొని ఇండ్లు నిర్మించుకునేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఇంతవరకు ఎన్ని దరఖాస్తులను అప్రూవ్ చేశారు, ఎన్ని ఇండ్లు గ్రౌండ్ చేశారు, ఎన్ని ఇండ్లు ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి అని ఆరా తీశారు. బేస్ మెంట్ వరకు నిర్మాణంలో ముందంజలో ఉన్న ఖమ్మం, సూర్యాపేట ఇతర జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. వేగంగా బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేశారు? దానికి అమలు చేసిన ప్రణాళిక ఏంటో అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పూర్తయిన ఇండ్లకు త్వరలోనే మొదటి దశ డబ్బులు చెల్లిస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల బాధ్యులకు సంబంధిత మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏ ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఆరా తీశారు. త్వరలోనే నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలను చేపట్టనున్నామని వెల్లడించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లికేషన్లు అప్డేట్ చేయాలని హౌసింగ్ ఎండీ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 12 మండలాల్లోని 12 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి 23 ఇండ్లు నిర్మాణానికి ఆమోదించగా, నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అదనపు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ శంకర్ డి ఈ ఖాజా ముజఫరుద్దీన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ కు దాతల సహాకారం



**వేములవాడ ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ: రాజన్న చారిటబుల్ ట్రస్ట్ యొక్క సేవా కార్యక్రమాలు చూసి వివిధ సేవా కార్యక్రమాల కొరకు దాతలు విరాళాలు అందించడం జరిగింది దాతలు జక్కని భూపతి %ం/ శీ%ఆగయ్య10,116,ఎడ్ల సుదర్శన్ బాబు ఎడ్ల లక్ష్మీరాజం 5116, నమాల పోశెట్టి వరలక్ష్మి నమాల వెంకట్రాజ్యం 2116 రూపాయలు తమ యొక్క విరాళాలు అందజేశారు ఇంకా ఎవరైనా దాతలు ఉంటే రాజన్న చారిటబుల్ ట్రస్ట్ కు విరాళాలు అందించవలసిందిగా ట్రస్ట్ సభ్యులు కోరారు మీరు అందించే ఆర్థిక సహాయం పేదవారికి అన్నదాన కార్యక్రమాలు వివిధ సేవా కార్యక్రమాల కుఉపయోగించడానికి సహకరించిన వారవుతారుఅని అందరూ సేవ చేయడానికి ముందుకు రావాలని రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పిలుపునిచ్చారు.

## నిరుపేదల ఇంటికలను నెరవేరుస్తున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**రంగారెడ్డి. ఏప్రిల్ 2. మన వార్త ప్రతినిధి.**
తలకొండపల్లిమండల కేంద్రంలో చలి చీమల కుమార్ తండ్రి పేరు జంగయ్య రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా స్లాబ్ కొరకు స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగిందిఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సీనియర్ నాయకులు జగతయ్య. సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య సీనియర్ నాయకులు. యాదయ్యవార్డ్ మెంబర్ మాజీ నూకం కోటేశ్వర్, వెంకటేష్ నరసింహ దశరథ మల్లేష్ రవికుమార్ రమేష్, నరసింహా, రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరల పై కల్వకుర్తిపోలీసుల దాడులు



**కల్వకుర్తి.ఏప్రిల్ 2. మన వార్త ప్రతినిధి**

**-పట్టుపడ్డ ఏడుగురు వ్యక్తులు..**

కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్ లో అఖిల్ అనే వ్యక్తి ఇంటిలో క్రాంతి అనే వ్యక్తి పేకాట ఆడిపిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ అట్టి స్థలానికి వెళ్లి తనిఖీ చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. పేకాట ఆడుతున్న వ్యక్తులు 1) అఖిల్ 2)క్రాంతి 3)సత్యం యాదవ్ 4)సంతు యాదవ్ 5)వంశీకృష్ణ 6)బురాన్ 7) ప్రశాంత్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 66,700 నగదు మరియు ప్యాక్ పత్తాలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్యాక్ పత్తాలు. అసాంఘిక కార్యక్రమాలు ఎవరు చేసిన సహించేది లేదని అట్టి సమాచారం కల్వకుర్తి పోలీసు వారికి ఇస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

## యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులుగా పెంట రమేష్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 02 ( మన వార్త జిల్లా ప్రతినిధి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి , దండబోయిన గణేష్ యాదవ్ లు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పెంట రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి , నూతన అధ్యక్షులు సూదగాని శ్రీహరి , ఐరెని కృష్ణ , కోన్నె వేంకటేశం , దండబోయిన గణేష్ యాదవ్ , బి.రేణుక , శారసి సంతోష , బొందుగుల నవిత , కె.కనకరాజు , గొట్టిపాముల సాయికృష్ణ ,ఎర్రగుంట కిరణ్ , డప్పు వీరాస్వామిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ , యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి




**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**

ఈనెల 4 నుండి జరగనున్న కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగింది. బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 16 వరకు ఇల్లందకుంట దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు అంతరాయం లేకుండా చూడాలని, అధిక లోటును దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు వివిధ మార్గాల ద్వారా వచ్చే అవకాశం ఉన్నందున సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీకేడ్లు, లైటింగ్, తాగునీటి సదుపాయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. జిల్లాతో పాటు ఇతర జిల్లా నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించాలని సూచించారు. స్వామివారి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా లైవ్ టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని అన్నారు. ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఇల్లందకుంట దేవస్థానం అతి పెద్దదని అన్నారు. ఈసారి సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి భక్తుడికి భోజనం, తాగునీరు అందిస్తామని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఉత్సవాల కోసం 6 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు వెయ్యి వాహనాలు పార్కింగ్ చేయవచ్చని అన్నారు. సీసీ కెమెరాలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రమేష్, ఏసీపి శ్రీనివాస్, ఆలయ ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ..



**ఇల్లంతకుంట,ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి ):**శ్రీరాములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల సురేష్ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణంలోహాహా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్నిహా చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు.హారేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామనిహా ఆయన స్పష్టం చేశారు.సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారాహా పేద కుటుంబాలకుహా భారం తగ్గుతుందని తెలిపారు.హా రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుత్తికొండ రవికుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోడి రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ గొడుగు శైలజ, కాంగ్రెస్ నాయకులు మేకల రామస్వామి, ఎల్లయ్య, సంజీవ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం



**ములుగు ఏప్రిల్ 2 మనవార్త**

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వంనికే దక్కుతుందని అన్నారు.బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట ,మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని,ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు.గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని,వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గాంధీజీ,అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం..



**-ఇంచార్జి ప్రణవ్..**

**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**

దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి,రాజ్యాంగ ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతుందని ఇది దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుదవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డు కేశవాపూర్ లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బీజేపీ నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచారని దీనికి క్షమాపణ చెప్పి,మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ పాదయాత్రతో గ్రామ,గ్రామాన వాడ,వాడలా బీజేపీ అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.దేశ సమగ్రతకు తామంధరం పాల్పడతమని ప్రతిజ్ఞ చేశారు.డప్పు చప్పుళ్ళతో వాడ,వాడలా తిరుగుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు.అంతకు ముందు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుదవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 15 వార్డులో,జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల,మడిపల్లి గ్రామాల్లో ఉచిత సన్నబియ్యం కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ప్రభుత్వంపై ఏటా 2300కోట్ల పై చిలుకు భారం పడుతున్న పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు..



**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడతల ప్రణవ్ బాబు, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గారు ఆనాడే గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగలు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారనీ చెప్పారు. హైదరాబాద్ గోల్కొండ కోటను కైవసం చేసుకొని కొన్ని సంవత్సరాలు పరిపాలన అందించారు. గొప్ప నాయకత్వ లక్షణాలున్న సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనాల కోసం ఈనాడు మన గౌరవ మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ అన్న సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామమైన సర్వేపేటలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోవర్గా పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, ఎర్రం సతీష్ రెడ్డి, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి, సాయిని రవి, బొంగోని వీరన్న, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొనగంటి రాము ,ఎలగందుల శ్రీహరి, పూదరి రేణుక, శివ, పంజాల అజయ్, గడ్డం దీక్షిత్ గౌడ, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సునీల్ సూర్యా, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అరెల్లి మల్ల గౌడ్, రామ్మూర్తి గౌడ్, నాగపురి సాయిలు, నాగపురి ప్రభాకర్, ముఖ్యర విజయ్, శ్రీపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.